పాఠకులు గత వారంరోజుల్లో విశేషాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-3-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 33, పేజీలు : 8+4 వెల : 8.00


పెరుగుతున్న సముద్ర మట్టం.. చైన్నై, కోల్‌కతాకు రిస్క్

కేన్సర్ నుంచి కోలుకున్న అమెరికా అధ్యక్షుడు బైడెన్

5లో



ఆటలో

శనివారం హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో బెథానీతో సానియా

# టెన్నిస్‌కు సానియా గుడ్‌బై

నేడు హైదరాబాద్‌లో చివరి మ్యాచ్

జీవితంలో తదుపరి దశలోకి ప్రవేశిస్తున్నా..

తర్వాతి తరం క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తా: సానియా

# 8 నుంచి ఆరోగ్య మహిళ

## మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కొత్త కార్యక్రమం

**సిపిఆర్‌పై నిర్దేశిత వర్గాలకు శిక్షణ పూర్తి చేయాలి**

**కంటి వెలుగును మరింత సమర్థంగా నిర్వహించాలి**

**అధికారులను ఆదేశించిన మంత్రి హరీష్ రావు**



శనివారం హైదరాబాద్‌లో విడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి హరీష్. చిత్రంలో మంత్రి ఎర్రబెల్లి తదితరులు

**హైదరాబాద్, మార్చి 04, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మరొక కొత్త కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. మార్చి 8 ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం అయిన మార్చి 8న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. సీపీఆర్, కంటి వెలుగు, కాంప్రహెన్సివ్ విమెన్ హెల్త్ ప్రోగ్రామ్‌పై జిల్లా కలెక్టర్లు, డీఎంహెచ్‌వోలు, ఎస్పీలు, పంచాయతీ, మున్సిపల్ శాఖ అధికారులతో మంత్రి హరీష్ రావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి శనివారం బీఆర్‌కే భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, సీఎం ఓఎస్‌డీ గంగాధర్, డైరక్టర్ పీఆర్ హన్మంత రావు పాల్గొన్నారు. మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళల సమగ్ర ఆరోగ్య పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు సూచనల మేరకు వైద్య, ఆరోగ్య శాఖ సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసిందన్నారు. మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలకి వైద్యం అందిస్తుందన్నారు. ప్రతి మహిళ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర మహిళలకు బహుమతిగా ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యే వైద్య సేవలు ప్రారంభిస్తామన్నారు. మొదటి దశలో 100 ఆరోగ్య కేంద్రాల్లో ప్రారంభించి.. మొత్తం 1200 ఆరోగ్య కేంద్రాలకు విస్తరింప చేస్తామన్నారు. ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలను నిర్వహించి ప్రత్యేక యాప్ ద్వారా మానిటరింగ్ ≫2

# 9న కేబినెట్ భేటీ

గవర్నర్ వద్ద గల పెండింగ్ బిల్లులపై చర్చ

ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీకి ప్లాన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి4:** ఈనెల 9వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ మంత్రివర్గ సమావేశం కానుంది. ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన ప్రగతి భవన్‌లో కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. పలుకీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇటీవల బడ్జెట్ ఆమోదం కోసం సమావేశమైన రాష్ట్ర కేబినెట్.. ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత... రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలకు అదేరోజు ఆమోదముద్ర వేసింది. అయితే, మరిన్ని అంశాలకు సంబంధించి నిర్ణయం తీసుకునేందుకు కేబినెట్ సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. సొంత ఇళ్ల స్థలాలు ఉండి, ఇళ్ల ≫2

# ఇక కొత్త 'టిఆర్ఎస్'!

## రంగంలోకి దిగుతున్న కెసిఆర్ ప్రత్యర్థులు

**కొందరు సీనియర్ నేతల సారథ్యంలో పార్టీ ఏర్పాటుకు సన్నాహాలు**

**పూర్తి పింక్‌రంగుతో జెండా.. నేడు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆత్మీయ సమావేశం**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి4:** తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు బిఆర్ఎస్‌గా మారింది. రాష్ట్రాన్ని సాధించుకుని,బంగారు తెలంగాణ మార్చుకున్నాం ఇప్పుడు దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం చోటు చేసుకుంది. కెసిఆర్ వదిలి పెట్టిన టిఆర్ఎస్‌ను అస్త్రంగా మార్చుకోవడానికి ఆయన ప్రత్యర్థులు రంగంలోకి దిగుతున్నారు. తెలంగాణలో మరో కొత్త పార్టీ ప్రారంభం కానుంది. కొత్త పార్టీ ఏర్పాటు వెనుక పెద్ద కసరత్తు జరుగుతోంది. వివిధ పార్టీల్లో అసంతృప్తిగా ఉన్న పెద్ద నాయకులు.. మాజీ ప్రజాప్రతినిధులు,ఉద్యమంలో తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుని రాజకీయంగా ఇప్పటికీ అవకాశాలు అందిపుచ్చుకోలేని నాయకులు అంతా ఒక్కటై పార్టీ పెట్టాలని నిర్ణయానికి వచ్చారు. ఇందులో కరీంనగర్,రంగారెడ్డి,ఖమ్మం,వరంగల్ జిల్లాలకు చెందిన నాయకులు ఉన్నారు. ఇక వీరికి తోడుగా నల్లగొండ బడా ఫ్యామిలీ కూడా తోడైందని సమాచారం. ఉద్యమకారులు కలిసి వస్తామని చెప్పడంతో రంగం సిద్ధం చేసుకుంటున్నారు. కొత్త పార్టీ ఏర్పాటు కోసం యత్నాలు చేస్తున్న నాయకులకు మంచి పలుకుబడి ఉంది. రాజకీయ నేపథ్యం,అనుభవం పుష్కలంగా ఉంది. వీటికి తోడు పార్టీ ఆలోచన చేస్తున్న వారంతా కూడా ఆర్థికంగా శక్తిమంతులు కూడా. అన్నింటికి మించి కెసిఆర్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సొంతంగా అధికారంలోకి రాకపోయినా కింగ్ మేకర్ కావాలన్నది వారి లక్ష్యమని ప్రచారం జరుగుతోంది. కాలం కలిసొస్తే కర్ణాటకలో జెడిఎస్‌కు అధికారం చిక్కినట్లు అవకాశమూ దక్కవచ్చన్నది వారి వ్యూహం. టిఆర్ఎస్ వినియోగిస్తున్న నియోన్ పింక్ కలర్ కాకుండా పూర్తి పింక్ కలర్‌తో కొత్త టిఆర్ఎస్ జెండాను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

కొత్త పార్టీలో బిఆర్ఎస్,బిజెపి,కాంగ్రెస్ పార్టీల్లో అసంతృప్తిగా ఉన్న నేతలు చేరే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక భాగస్వాములు కూడా కొత్త పార్టీలోకి వస్తారని తెలుస్తోంది. అంతేకాదు ఇటీవల కొందరు బిజెపిలో చేరికకు రంగం సిద్ధం చేసుకుని మళ్లీ ఆగిపోవడానికి కారణం కొత్త పార్టీ టిఆర్ఎస్ అంటున్నారు. మొత్తానికి తెలంగాణ రాజకీయాల్లో సెన్సేషన్‌గా మారిన పార్టీ వ్యవహారాల్లో పార్టీ పేరు,జెండా,అజెండా కూడా ఇంకా సంచలనం రేపుతున్నాయి. తెలంగాణ రైతు సమితి, తెలంగాణ రాజ్య సమాఖ్య, తెలంగాణ రక్షణ సమితి తదితర పేర్లను నేతలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ పేర్లన్నీ దాదాపుగా కేంద్ర ఎన్నికల కమిషన్ వద్ద రిజిస్టర్ అయ్యాయని అంటున్నారు. మరి ఈ కొత్త పార్టీ తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి ≫2



# వేసవి ఆరంభంలోనే.. కరెంటుకు భారీ డిమాండ్

**295.49 మిలియన్ యూనిట్లకు పెరిగిన వినియోగం**

**300 మిలియన్ యూనిట్లకు చేరే అవకాశం**

**ఆందోళనలో తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు**

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యుత్ వినియోగం భారీగా రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ఈ నెల 3వ తేదీన 14856 మెగావాట్లకు (295.49 మిలియన్ యూనిట్లు) భారీగా గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైంది. ఫిబ్రవరి నెలలో 28వ తేదీన రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 14794 మెగావాట్ల (286.824 మిలియన్ యూనిట్లు) విద్యుత్ పీక్ డిమాండ్ ఏర్పడింది. ఈ రికార్డును ఇప్పుడు అధికమించి బ్రేక్ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్‌కు గంటల తరబడి కోతలు పెడుతున్నారు. ఇలా విద్యుత్ వినియోగం పెరుగుతూ పోతే తమ పరిస్థితి ఏమిటనేది తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల్లో ఆందోళన నెలకొంది. రానున్న రోజుల్లో 16 వేల మెగావాట్లు (300 మిలియన్ యూనిట్లు)కు చేరుకున్నా ఆశ్చర్యపోనవసరం లేదని విద్యుత్ శాఖ అధికారవర్గాలు భావిస్తున్నాయి. గత పది రోజులుగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం జరుగుతున్న తీరు తెన్నులను పరిశీలిస్తే ఫిబ్రవరి 23వ తేదీన 14526 మెగావాట్లు (286.166 మిలియన్ యూనిట్లు) విద్యుత్ వినియోగం జరగ్గా, 24 న 14501 మెగావాట్లు (288.602 మిలియన్ యూనిట్లు), 25వ తేదీన 14380 మెగావాట్లు (285.378 మిలియన్ యూనిట్లు), 27న 14595 మెగావాట్లు (290.488 మిలియన్ యూనిట్లు), 28న 14794 మెగావాట్లు (286.824 మిలియన్ యూనిట్లు), ఈ నెల 1వ తేదీన 14527 మెగావాట్లు (289.972 మిలియన్ యూనిట్లు), 2న 14390 మెగావాట్లు 288.714 మిలియన్ యూనిట్లు), 3వ తేదీన ≫2

# 6 నుంచి ఎడ్ సెట్ దరఖాస్తుల స్వీకరణ

మే 16న మూడు సెషన్‌లలో పరీక్ష

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2023కి సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 6నుంచి స్వీకరించనున్నారు. ఏప్రిల్ 20 వరకు అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 18న పరీక్షను నిర్వహించనున్నారు. ఎడ్‌సెట్-2023కి సంబంధించిన షెడ్యూల్‌తోపాటు నోటిఫికేషన్‌ను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి శనివారం విడుదల చేశారు. ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సీహెచ్ గోపాల్‌రెడ్డి, రిజి స్ట్రార్ ప్రొఫెసర్ ≫2



కార్తీక్ (ఫైల్)

# పాఠశాల విద్యార్థి అనుమానాస్పద మృతి

టీచర్లు కొట్టినట్లు ఆరోపణ

విచారణకు మంత్రి సబిత ఆదేశం

**పూడూరు, మార్చి 4, ప్రభాత వార్త:** వికారాబాద్ జిల్లాలోని కేశవరెడ్డి రెసిడెన్సియల్ పాఠశాలలో ఓ విద్యార్థి అనుమానాస్పదంగా మృతి చెందాడు. పాఠశాల ఉపాధ్యాయులే కొట్టడంతో తమ కుమారుడు ≫2

# సిసోడియా ఇంకా సిబిఐ కస్టడీలోనే

మరో రెండు రోజులు పొడిగింపు

బెయిలు పిటిషన్‌పై విచారణ 10వ తేదీకి వాయిదా



**న్యూఢిల్లీ, మార్చి 4:** లిక్కర్ కుంభకోణంలో ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు కోర్టులో చుక్కెదురైంది. ఆయన బెయిల్ పిటిషన్‌పై విచారణను ఈ నెల 10కి న్యాయస్థానం వాయిదా వేసింది. అలాగే సిబిఐ కస్టడీని కూడా మరో రెండు రోజులు పొడిగించింది. సిసోడియాకు కోర్టు గతంలో విధించిన ఐదు రోజుల సిబిఐ కస్టడీ శనివారంతో ముగిసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆయనను మధ్యాహ్నం రెండు గంటలకు అధికారులు రౌస్ ఎవెన్యూ కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణకు వారు మరింత సమయం కోరగా అందుకు న్యాయస్థానం అంగీకరించింది. మరోవైపు సిసోడియా అరెస్టుకు నిరసనగా ఆప్ కార్యకర్తలు ఆ పార్టీ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. దీంతో ఢిల్లీలోని సిబిఐ ప్రధాన కార్యాలయం వద్ద అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య మాజీ డిప్యూటీ సిఎం సిసోడియాను కోర్టుకు తరలించారు. ఇదిలా ఉండగా మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పైన కూడా కోర్టులో వాదనలు జరగనున్నాయి. తనను కస్టడీలో ఉంచితే ఎలాంటి ప్రయోజనం ఉండదని, ఈ కేసుకు సంబంధించి సిబిఐ అన్నింటినీ స్వాధీనం ≫2



సిరిసిల్ల పాదయాత్రలో శనివారం పిసిసి చీఫ్ రేవంత్

# మ్యాక్స్‌సొసైటీలతో కమీషన్‌లు

**నేరెళ్ల ఘటనపై బండి సంజయ్ ఎస్సీ కమిషన్ నివేదికను బయట పెట్టాలి**

**కాళేశ్వరం 9వ ప్యాకేజీ పనులను పడావు పెట్టిన కెటిఆర్: పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి**

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 4, ప్రభాతవార్త:** ఇక్కడి చేనేత కార్మికులు సంతోషంగా ఉన్నారని అనుకున్నా..వారందరికి పుట్టెడు దుఃఖ ఎక్కువుంది..మ్యాక్స్ సొసైటీల పేరుతో బతుకమ్మ చీరల కమిషన్ ఇచ్చినోళ్లకే పనులు ఇచ్చారని తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. శనివారం పాదయాత్రలో బాగంగా సిరిసిల్ల పట్టణంలోని నేతన్న విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్, కెటిఆర్‌లపై విరుచుకుపడ్డారు. సిరిసిల్లలో కెటిఆర్‌ను కాదని ఎవరు రారని, పోలీసుల ద్వారా అడ్డుకుంటారని అనుకున్నానని అయినా అధిక సంఖ్యలో తరలివచ్చారని తెలిపారు. బతుకమ్మ చీరల పేరుతో కమిషన్‌ల దందా ఇక్కడ కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కెకె మహేందర్ రెడ్డి కెసిఆర్‌తో కలిసి సేవలందించారని తెలిపారు. కెసిఆర్‌ను ఎవరు నమ్మనపుడు కొండా లక్ష్మణ్‌బాపుజీ ట్యాంక్‌బండ్‌పై తనబంగ్లాను పార్టీ కార్యాలయానికి ఇచ్చారని ఆయన చనిపోతే మాత్రం కనీసం చూడ డానికి కూడ రాని దుర్మార్గుడు కెసిఆరని ధ్వజమెత్తారు. త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను కాలనాగుల్లా కల్వకుంటుంబం కాటేస్తుందని విమర్శించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 2009 వరకు కెకె మహేందర్ రెడ్డి కెసిఆర్‌కు చేదోడు వాదోడుగా ఉన్నాడని కెటిఆర్ రాగానే కన్న కొడుకుకు టిక్కెటు ఇచ్చాడని ఆరోపించారు. అప్పటి నుంచి అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ అండగా ఉంటున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో మానేరు ఇసుక దోపిడి జరుగుతుంటే దళిత బిడ్డ లారీ కింద పడి చనిపోతే ప్రజలు తిరగబడితే పోలీసుల ద్వారా చిత్ర హింసలకు గురి చేశారని తెలిపారు. తీవ్ర చిత్ర హింసలకు గురి చేసిన పోలీస్ అధికారులకు హైదరాబాద్‌లో పెద్దపెద్ద పోస్టింగ్‌లు ఇచ్చారని దుయ్యబట్టారు. ఆరోజు నెరేళ్లలో జరిగిన సంఘటనపై బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ ఎస్సీ కమిషన్ ≫2

# ప్రతి ఇంటికి రాహుల్ సందేశం చేరవేయాలి

**కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి థాకరే**

**హైదరాబాద్ మార్చి 4 ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రతి ఇంటికి రాహుల్‌గాంధీ సందేహాన్ని చేరవేయాలని, అదేవిధంగా హాత్ సే హాత్ జోడో స్టిక్కర్‌ను అంటించాలని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే నేతలకు సూచించారు. శనివారం గాంధీభవన్‌లో హాత్ సే హాత్ జోడోకు సంబంధించి నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఠాక్రే మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడి ప్రభుత్వం అన్ని సంస్థలను ఆదానీకి కట్టబెడుతుందన్నారు. రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ధరణి కారణంగా ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. నేతలు అందరూ కలిసి కట్టుగా ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. మండల స్థాయి నేతలు హాత్ సే హాత్ జోడోను ముందుకు తీసుకుని వెళ్లాలన్నారు. 15 రోజులలో మళ్లీ వచ్చి మరోసారి సమావేశం నిర్వహిస్తానన్నారు. జిల్లాలలో నిర్వహించే సమావేశాలకు పార్టీ అనుబంధ విభాగాలన్నింటిని పిలవాలన్నారు. నేతలంతా విబేధాలను పక్కకు పెట్టి జోడో యాత్రను కలిసికట్టుగా పనిచేయాలన్నారు. అనంతరం సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపిలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగామారాయన్నారు. ప్రజల ≫2



7లో

విశాఖలో జరిగిన సమ్మిట్‌లో కేంద్రమంత్రి కిషన్, ఎపి సిఎం జగన్

# సమ్మిట్‌కు అద్భుత స్పందన

**పెట్టుబడుల వృద్ధికి ఈ శిఖరాగ్ర సదస్సు కీలకం**

**రూ.13.41 లక్షల కోట్లతో 378 ఒప్పందాలు**

**6 లక్షల మందికి ఉద్యోగావకాశాలు**

**ముగింపు సమావేశంలో ఎపి సిఎం జగన్**

లిక్కర్ స్కాం..

## మాగుంట రాఘవరెడ్డి రిమాండు పొడిగింపు

బెయిల్ పిటిషన్‌పై 16న విచారణ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన ఎపి వైసిపి ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి జుడిషీయల్ రిమాండును మరో రెండు వారాలు పొడిగిస్తూ ఢిల్లీలోని రౌస్‌అవెన్యూ కోర్టు శనివారం ఆదేశించింది. రాఘవరెడ్డి రిమాండు ముగియడంతో ఇడి అధికారులు ఆయనను కోర్టులో హాజరుపరిచి, రిమాండును పొడిగించాలని కోరడంతో కోర్టు రెండు వారాల పాటు రిమాండును పొడిగించింది. మరోవైపు రాఘవరెడ్డి తరపున దాఖలైన బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది. రాఘవరెడ్డిని ఇడి అధికారులు ఇటీవల అరెస్టు చేయడం తెలిసిందే. ఈ స్కాంలో ఎపి నుంచి అరెస్టయిన మొదటివ్యక్తి రాఘవరెడ్డి కావడం గమనార్హం.



## రాంచోడి కబాలోస్ క్లబ్‌లో గుర్రపు స్వారీల పోటీ

పెద్దఎత్తున పాల్గొన రైడర్స్: డిజిపి అంజనీకుమార్

**మొయినాబాద్, మార్చి 4, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో ఆడ్వంచర్ స్పోర్ట్స్‌కు చాలా స్కోప్ ఉందని డిజిపి అంజనీకుమార్ అన్నారు, శనివారం హైదరాబాద్ పరిసర ప్రాంతంలోని మొయినాబాద్ మండల్ ఆజీజ్‌నగర్ గ్రామ రెవెన్యూలో గల రాంచోడి కబాలోస్ క్లబ్‌లో గుర్రపు స్వారీల పోటీని నిర్వహించారు, ఈ కార్యాలయ రాంచోడి కబాలోస్ క్లబ్‌లో గుర్రపు స్వారీల పోటీలను ఆర్గనైజర్స్ ర్యాంచో డెక్యాబ్‌లర్ తరుపున ఆర్ట్స్ జంపింగ్ పోటీలు నిర్వహించారు, ఆర్గనైజర్లు రవీంద్రనాథ్, సునీలారెడ్డి, రాజశేఖర్ శివరాజ్, సాయికుమార్, శివకుమార్, రవిందర్ సిల్వారి, వీరి ఆధ్వర్యంలో శనివారం నగరశివారులో మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ ర్యాంచో డి క్యాబులస్ పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా తెలంగాణ రాష్ట్ర డీజిపి అంజన్ కుమార్, టివి5 డైరెక్టర్, చైర్మెన్ బిఆర్.నాయుడు, ఫిషర్ డిపార్ట్‌మెంట్ ఛీఫ్ ఎగ్జిగేటివ్ ఐఎఫ్ఎస్ సువర్ణ తధితరులు హాజరయ్యారు, ముందుగా ఆర్గనైజర్స్ మాట్లాడుతూ హైద్రాబాద్‌లో ర్యాంచో ఢి కబాలోస్ తరుపున అన్ని ఆర్గనైజర్స్‌ను ఒకదాటిపైకి తచ్చి గుర్రాలనే ఒక అందమైన జంతువులను మనుషులు ఎలా దెగ్గరికి తీసుకోవాలో అనే ఐడియాతో ఈ కార్యాక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు, గతంతో పోలీస్తే గుర్రపు స్వారి పోటీలో చాల మేరకు తగ్గిపోయాయని అన్నారు, గుర్రపు పోటీలను తిరిగి గత పూర్వ వైభవం ఎలా తీసుకోని రావాలని వేరే క్లబ్‌లను ఒక దాటి పైకి తెచ్చి మంచి ఈవేంట్‌ను చేస్తున్నామన్నారు, ఈ స్పోర్ట్ కు మద్దతుగా చాల ఆర్గనైజర్స్ మరియు క్లబ్‌లు ముందుకు వస్తున్నాయన్నారు, ఒక గుర్రాన్ని ఎత్తుల పై నుండి దుక్కించడం అనేది ఒక ఫ్యిజికల్ ఫిట్‌తో పాటు ఒక మంచి మెంటలీ స్టెబ్లిటీ లభిస్తుందన్నారు, ముఖ్య అతిధి డి.జి.పి అంజన్ కుమార్ మాట్లాడుతూ ఇది ఒక మంచి కొత్త కార్యాచరణతో ప్రారంభమైదని, ఆర్గనైజర్స్‌కు, పోటీదారులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు, హైదరాబాద్ సిటిలో అడ్వేంచర్ స్పోర్ట్స్‌కు మంచి స్కోప్ ఉందని అన్నారు, ఇదేవిధంగా కోన్ని క్లబ్‌లు, రైడింగ్ సెంటర్‌లు ఇంకా హైద్రాబాద్‌లో కావాలన్నారు, స్త్రీ, పురుషులకు ఈ పోటీలతో మంచి శుభపరిమానం అన్నారు, ప్రస్తుత సమాజంలో చాల మంది యువత ఇంటర్‌నేట్, మరియు ఆన్‌లైన్ గేమ్‌లు ఆడుతున్నారని అది మన సాంప్రదాయం కాదని, మైదానంలో ఆటలు ఆడడమే మన సంస్కృతి అన్నారు, ముఖ్యంగా యుత్‌కు ఇది గుర్రపు స్వారి నిజమైన గేమ్ అన్నారు, యువత క్రీడా మైదానంలో ఆటలు ఆడడం వల్ల, వారి శారీరక ఎదుగుదల మరియు మానసికంగా ఎదుగుతారన్నారు, ఇంట్లో కుర్చోని స్క్రీన్ పై ఆడే ఆటలకు యువత స్వస్థి పలికి గ్రౌండ్‌లో ఆడే ఆటలకు ముఖ్యంగా గుర్రపు స్వారి ఎంతో ఉపయోగ కరంగా ఉంటుదని అన్నారు, అనంతరం విజయం సాధించిన వారికి ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు,

## వైఎస్సార్‌టిపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్‌గా దేవేందర్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** వైఎస్సార్‌టిపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్‌గా తూడి దేవేందర్‌రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి ఉత్వర్వులు జారీచేశారు. ఈ మేరకు శనివారం క్రమశిక్షణ సంఘం సభ్యులను నియమించారు. చైర్మన్ తూడి దేవేందర్‌రెడ్డి, సభ్యులుగా సయ్యద్ ముబ్తాబా అహ్మద్, భుజాల వెంకటేశ్వర్‌రెడ్డిలను షర్మిల నియమించారు.

# అందరికి ఆరోగ్యమే ప్రభుత్వ సంకల్పం

- జాతీయ ఆరోగ్య సూచికల్లో గణనీయ ప్రగతి
- 3 అంచెల వైద్యాన్ని.. 5 అంచెలుగా విస్తరణ
- కంటి వెలుగులో ఇప్పటివరకు 63.82 లక్షల మందికి పరీక్షలు





**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకాన్ని జనవరి 19 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమాన్ని రూపొందించి జిల్లాల్లో అమలు పరుస్తున్నారు. ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించుకుంటూ లోటుపాట్లను సవరించుకుంటూ కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం కింద ఇప్పటి వరకు 63,82,201 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. దృష్టి లోపం ఉన్న 11.40 లక్షల మందికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. కంటి వెలుగులో ఎక్కువగా దగ్గరి చూపు కనిపించక ఇబ్బందిపడే వారే అధికంగా ఉన్నట్టు శిబిరాలోలన నమోదవుతున్న లెక్కలు చెబుతున్నాయి. 40 ఏళ్ల పైబడిన వారిలో చాలా మందికి దగ్గరి చూపు కనిపించడంలేదు. అలాంటి వారికి తక్షణమే రీడింగ్ గ్లాసులను అందజేస్తున్నారు. 50 ఏళ్ల పైబడిన వారు అత్యధికంగా మోతబిందు(కాటరాక్ట్) సమస్యతో బాధపడుతున్నారు. శస్త్రచికిత్స అవసరం అయిన వారికి చికిత్స చేసే సమయాన్ని చరవాణి ద్వారా సమాచారం చేరవేస్తున్నట్టు వైద్య సిబ్బంది చెబుతున్నారు. పట్టణ పేదలకు నాణ్యమైన ప్రభుత్వ వైద్య సేవలను అందించే లక్ష్యంతో గ్రేటర్ హైదరాబాద్‌లో 256 బస్తీ దవాఖానాలను ప్రభుత్వం నెలకొల్పింది. వీటి స్ఫూర్తితో సీఎం ఆదేశాలతో 141 మున్సిపాలిటీల్లో కొత్తగా 288 బస్తీ దవాఖానాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. జిల్లా ప్రధాన ఆసుపత్రుల్లో మాతాశిశు కేంద్రాలను ఏర్పాటు చేసి రికార్డు స్థాయిలో కాన్పులు చేస్తున్నారు. బస్తీ దవాఖానాల్లో అత్యవసర కేసులను కూడా చూసేలా వైద్యులను ఏర్పాటు చేస్తున్నారు. కుటుంబ సంక్షేమ కార్యక్రమాల అమలుతో జాతీయ ఆరోగ్య సూచీకల్లో తెలంగాణ రాష్ట్రం గణనీయంగా ప్రగతి సాధించింది. లక్ష ప్రసవాలకు 2014లో 92 ఉన్న మాతృమరణాలు.. 2022 నాటికి 56కి తగ్గాయి. 2014లో 39 ఉన్న శిశుమరణాలు.. 2022 నాటికి 23కి తగ్గాయి. 2014లో 5 సంవత్సరాల లోపు పిల్లల మరణాలు 41 ఉంటే.. 2022 నాటికి ఆ సంఖ్య 30కి పడిపోయింది. 2014లో 25గా ఉన్న బాలింత మరనాలు.. 2022 నాటికి 16కి తగ్గాయి. ఇమ్యూనైజేషన్‌లో 2014లో 68 శాతం ఉంటే.. 2022లో 100 శాతంకు చేరింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 2014లో 30 శాతం ప్రసవాలు జరిగితే.. 2022లో అవికాస్త 56 శాతానికి పెరిగాయి.

ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవాల సంఖ్య 98 శాతానికి పెరిగింది. కేంద్ర ప్రభుత్వంకు చెందిన నీతి ఆయోగ్ విడుదల చేసిన 4వ ఆరోగ్య సూచిల్లో తెలంగాణ రాష్ట్రం కేరళ, తమిళనాడు తరువాత 3వ స్థానంలో నిలిచింది. తలసరి ప్రభుత్వం చేస్తున్న వైద్య ఖర్చుల్లో రూ. 1698తో హిమాచల్ ప్రదేశ్, కేరళ తరువాత రాష్ట్రంగా నిలిచింది. ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాల అమలులో మొదటిస్థానంలోనూ.. నాన్ కమ్యూనికబుల్ వ్యాధుల స్క్రీనింగ్‌లో 2వస్థానంలో నిలిచింది. కరోనా నియంత్రణతోపాటు కోవిడ్ వ్యాక్సినేషన్‌లో తెలంగాణ ముందు నిలిచింది. గతంలో మూడు అంచెల ప్రాథమిక సేవలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ద్వితీయ స్థాయి సేవలకు జిల్లా ఆసుపత్రులు. స్పెషాలిటీ సేవలకు మెడికల్ కాలేజీలుగా ఉన్న వైద్య సేవల వ్యవస్థకు అదనంగా ప్రివెంటీవ్ సేవలకు బస్తీ,పల్లె దవాఖానాల, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకు టిమ్స్‌లతో 5 అంచెల వ్యవస్థగా మార్చి ప్రజల ముంగిటకే ప్రాథమిక వైద్యాన్ని పేదలకు అందుబాటులోకి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను తెచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కింది. హైదరాబాద్‌లోని 18 ప్రధాన ఆసుపత్రులకు వైద్య సేవలు పొందుతున్న రోగులతోపాటు వచ్చే సహాయకులకు రూ. 5కే మూడు పూటలా భోజన సదుపాయం కల్పించబడింది. ఈ పథకం కింద ప్రతి రోజు సుమారు 18,600 మంది రోగి సహాయకులు లబ్ధిపొందుతున్నారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అధ్వర్యంలో ముందు చూపుతో అందరికి అభివృద్ధి, సంక్షేమఫలాలు అందించుటకు ప్రభుత్వం చేస్తున్న కృషి మంచి ఫలితాలను ఇస్తుంది. అదే స్ఫూర్తితో ఆరోగ్య కుటుంబ సంక్షేమ పథకాల అమలులో ముందున్న రాష్ట్రం ఆరోగ్య తెలంగాణగా రూపుదిద్దుకుంటున్నది.

## సంపద పెంచండి.. ఇతరులకు పంచండి

- విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందాలి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు




మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** మాతృబాష కళ్ళలాంటిదని ఇంట్లీషు బాష కళ్లద్దాల లాంటిదని ఇంగ్లీష్ ఒక బాష మాత్రమే కానీ సంస్కృతి కాదని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. హనుమకొండ జిల్లాలోని నయీమ్‌నగర్‌లోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీలో శనివారం 11వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని అవలంభించిందని పోటీ పరీక్షల్లో ఆయా రాష్ట్రాల మాతృ బాషలోనే పరీక్ష రాసే వెసులుబాటు కల్పించిందని ఆయన సూచించారు. దేశంలో ఎన్ని కులాలు, మతాలు ఉన్న మనమంతా భారతీయులమే అన్న విషయాన్ని యువత మరిచిపోవద్దని ఆయన సూచించారు. టెక్నాలజీలో భారత్ ముందుకు వెళుతుంది. ఆ దిశగా యువత నూతన జాతీయ విద్యా విధానంపై దృష్టి సారిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఇష్టమైన పనిలో కష్టపడితే నష్టం లేదనీ ఇష్టంలేని పనిలో సమయాన్ని వృదా చేసుకుంటే జీవితంలో ఎంతో కోల్పోతామని అన్నారు. చదువుతున్న దేశాలలో పోలిస్తే భారత్ ఎంతో ముందంజలో ఉందని దానికి అనుగణంగానే మనం మేదస్సుకు పదును పెట్టి ఊటి ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో మరింత వృద్ధి చెందచ్చు అని ఆయన తెలిపారు. దీనిలో భాగంగానే భారత్ ముందుకు వెళ్తుందని ఈ సందర్భంగా ఆయన సూచించారు. నాలుగో అభిశృద్ధి చెందిన దేశంగా మారబోతుందని తెలిపారు. విద్యాలయాల్లో తరగతి గది వరకే విద్య పరిమితి కాకుండా విద్య పరిణితి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎల్ఇటీ డైరెక్టర్ ఎన్వి రమణరావు, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, కళాశాల చైర్మన్ పురుషోత్తంరెడ్డి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో యూరోఫిన్స్ సంస్థ పెట్టుబడులు

మంత్రి కెటిఆర్‌తో చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 4:** తెలంగాణకు పెట్టుబడులు తరలిస్తూనే ఉన్నాయి. రెండు రోజుల క్రితం తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించన విషయం తెలిసిందే. తాజాగా మరో సంస్థ కూడా ముందుకు వచ్చింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్‌తో యూరప్‌కు చెందిన యూరోఫిన్స్ సంస్థ బృందం శనివారం భేటీ అయింది. ఆ సందర్భంగా హైదరాబాద్‌లో సంస్థ పెట్టుబడి ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశంలో బయోఫార్మా సర్వీసెస్ యూరప్ ప్రెసిడెంట్ నటాలియా శుమాన్‌తో పాటు ఇతరులు పాల్గొన్నారు. కెటిఆర్ దావోస్ పర్యటనలో వెయ్యి కోట్ల పెట్టుబడిని యూరోఫిన్స్ సంస్థ ప్రకటించిన విషయం తెలిసిందే.

## రెండోరోజు కస్టడీలో సీన్ రీకన్‌స్ట్రక్షన్

పలు కోణాల్లో హరిహరకృష్ణను విచారిస్తున్న పోలీసులు

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), మార్చి 4, ప్రభాతవార్త:** బిటెక్ విద్యార్థి నవీన్ హత్య కేసులో నిందితుడు హరిహరకృష్ణను పోలీసు కస్టడీలోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. 7 రోజుల కస్టడీలో భాగంగా శుక్రవారం హరిహర కృష్ణను పలు అంశాల గురించి పోలీసులు ప్రశ్నించారు. 2వ రోజు శనివారం తెల్లవారుజామునే 3 గంటల ప్రాంతంలో నిందితుడు హరిహరకృష్ణను ఎల్‌బి నగర్ డిప్యూటీ కార్యాలయం నుండి మర్డర్ కేసు సీన్ రికన్‌స్ట్రక్షన్ కోసం తీసుకెళ్లారు.

గత నెల 17న జరిగిన హత్యకు సంబంధించిన వివరాలను సేకరించేందుకు పోలీసులు శనివారం తెల్లవారుజామున మొదటగా పెద్దఅంబర్‌పేట వైన్స్ వద్దకు తీసుకెళ్లి అక్కడినుండి హత్య జరిగిన ప్రదేశానికి తీసుకెళ్లి తరువాత అవయవాలను పడేసిన ప్రాంతం బ్రాహ్మణపల్లికి తీసుకెళ్లి బ్రాహ్మణపల్లిలో నివసించే హరిహరకృష్ణ స్నేహితుడి ఇంటికి తీసుకెళ్లి విచారించారు. అనంతరం మూసారాంబాగ్‌లో నివసించే హరిహరకృష్ణ సోదరి ఇంటికివెళ్లి విచారణ చేపట్టి వివరాలను సేకరించి నమోదు చేసుకున్నారు. తిరిగి ఎల్‌బినగర్ ఎస్ఓటి కార్యాలయానికి తరలించారు.

### హత్య కేసులో హరిహరకృష్ణ ఒక్కడేనా.. మరెవరైనా ఉన్నారా?

బిటెక్ విద్యార్థి నవీన్‌ను అతికిరాతకంగా హత్యచేసి శరీర భాగాలకు సంబంధించి ఉన్మాదిగా వ్యవహరించిన నిందితుడు హరిహరకృష్ణ ఒక్కడే ఈ హత్యకు పాల్పడ్డాడా.. మరెవరైనా సహకరించారా అనే కోణంలో పోలీసులు క్షుణ్ణంగా విచారణ చేపడుతున్నారు. నవీన్ హత్యకేసు విషయాన్ని హరిహరకృష్ణ మిత్రుడు హాసన్, ప్రియురాలికి తెలిసినప్పటికీ పోలీసులు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఉంచడంతో ఇతరుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులకు హరిహరకృష్ణ లొంగిపోయే ముందు మృత దేహానికి సంబంధించి తొలగించిన కొన్ని భాగాలను తగులబెట్టిన సమయంలో హరిహరకృష్ణ మిత్రుడు హాసన్ ఉండవచ్చని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హరిహరకృష్ణ ప్రియురాలిని సఖి కేంద్రంలో పోలీసులు విచారించినప్పటికీ ఎలాంటి విషయాలను చెప్పకపోవడంతో కస్టడీలో ఉన్న హరిహరకృష్ణతోపాటు మరోసారి ఆ యువతిని విచారించే అవకాశాలున్నాయి. కాల్ డేటా ఆధారంగా పోలీసులు పలు కోణాల్లో విచారణ చేపడుతున్నారు.

## త్వరలో ద్రవ రూపంలో డిఎపి ఎరువు

ఇక మార్కెట్లో నానోయూరియా విడుదల

కేంద్రం కీలక నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** ఎరువుల్లో స్వయం సమృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇంత వరకూ ఘన పదార్థాంగా ఉండే మరో ప్రధాన ఎరువు డ్రై అమ్మోనియమ్ ఫాస్ఫేట్ (డీఏపీ)ను కూడా ద్రవ రూపంలో (నానో డీఏపీ) తీసుకొచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో) సంస్థ తయారు చేసిన ద్రవ రూపంలో ఉండే నానో యూరియా ఎరువును మార్కెట్లోకి విడుదల చేసేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ శనివారం ఈ విషయాలను తన ట్విట్టర్ ఖాతాల్లో వెల్లడించారు. భారత ప్రభుత్వం ఇప్పుడు ద్రవ రూపంలో ఉండేలా నానో డీఏపీకి కూడా ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే నానో యూరియాను అందుబాటులోకి తెచ్చిన ఇఫ్కో సంస్థ తాజాగా డీఏపీని కూడా ద్రవ రూపంలో తీసుకువస్తోంది. నానో డీఏపీ 500 మిల్లీ లీటర్ల బాటిల్‌లో రానుంది. దీని ధర 600 రూపాయలుగా ఇఫ్కో సంస్థ నిర్ణయించింది.

ప్రస్తుతం 1,350 రూపాయల విలువ కలిగిన ఒక డీఏపీ బ్యాగ్‌కు ఈ 500 మిల్లీ లీటర్ల బాటిల్ సమానమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు ఇది నిదర్శనమన్నారు. ఈ విజయం రైతులకు మేలు చేస్తుందని స్పష్టం చేశారు. కాగా సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా ఇఫ్కో నానో యూరియాను ద్రవ రూపంలో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున అందుబాటులోకి తీసుకొచ్చేందుకు గత కొంతకాలంగా ప్రయత్నాలు చేస్తోంది. దీని ఉత్పత్తి కోసం అవసరమైన తయారీ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో నానో యూరి యాను మార్కెట్లో విక్రయిం చేందుకు కేంద్ర వ్యవ సాయ మంత్రిత్వ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నానో ఎరువుల వల్ల దేశానికి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని గణనీయంగా తగ్గించడంలో సహాయపడుతుందని మంత్రిత్వ శాఖ కార్యదర్శి స్పష్టం చేశారు. రాబోయే వానాకాలానికి రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చేం దుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు వెల్లడించారు.

## పురావస్తు శాఖ కళాఖండాల విభజనపై కసరత్తు

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో ఎపి ముఖ్యకార్యదర్శి సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 4:** రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసుల శాఖల మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన సర్వీసులు, ఆర్కియాలజీ శాఖల ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వాణిమోహన్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య పురావస్తు శాఖకు చెందిన పురావస్తు సంపద,చారిత్రక,వారసత్వ,కళా ఖండాలు విభజనపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రం విభజన జరిగిన తర్వాత తెలంగాణ రాష్ట్రానికి చెందిన చారిత్రక,వారసత్వ సంపద,కళా ఖండాల విభజన అసంపూర్తిగా జరిగిందన్నారు. తెలంగాణకు చెందిన కొన్ని అద్భుత కళా ఖండాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు మ్యూజియంలలో ఉన్నాయన్నారు. అలాగే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కొంత పురావస్తు సంపద, చారిత్రక, వారసత్వ,కళాఖండాలు కొన్ని తెలంగాణ లోని పలు మ్యూజియంలలో ఉన్నాయన్నారు. ఇరు రాష్ట్రాల పురావస్తు శాఖల విభజన పూర్తి స్థాయిలో రాష్ట్రాల మధ్య విభజన జరిగేలా తెలంగాణ రాష్ట్రం నుంచి గతంలోనే ఒక కమిటీని రూపొందించామన్నారు. కానీ, ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పురావస్తు శాఖ విభజన,కళా ఖండాల గుర్తింపుపై కమిటీని నియమించలేదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఏపి ముఖ్యకార్యదర్శి వాణిమోహన్ దృష్టికి తీసుకొచ్చారు. ఇరు రాష్ట్రాల మధ్య స్నేహపూర్వకంగా విభజన జరగాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్కియాలజీ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాతో విభజన చర్యలు చేపట్టాలని టెలిఫోన్‌లో ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య పురావస్తు శాఖ పూర్తి స్థాయిలో విభజన జరిగేలా,ఇరు రాష్ట్రాలకు చెందిన కళా ఖండాలు ఆయా రాష్ట్రాలకు చెందేలా ప్రత్యేక చొరవ చూపాలని ఏపీ రాష్ట్రాన్ని కోరారు.

## కార్పొరేట్ కాలేజీలు నిబంధనలు పాటించేలా చూడాలి




- కార్పొరేట్ కాలేజీలు.. బడ్జెట్ కాలేజీలు వేరువేరు
- విద్యార్థులు చిన్న సమస్యలకు తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవద్దు
- టిపిజెఎంఎ ప్రభుత్వానికి విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని కార్పొరేట్ కాలేజీలు ఇంటర్ బోర్డు రూపొందించిన నియమ నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేటు జూనియర్ కాలేజ్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(టీపీజేఎంఏ) డిమాండ్ చేసింది. అలాగే రాష్ట్రంలో కార్పొరేట్ కాలేజీలు.. బడ్జెట్ కాలేజీలు వేరు వేరుగా ఉన్నాయని అన్నింటిని ఒకేలాగా చూడొద్దని సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌరి సతీష్ అన్నారు. రాష్ట్రంలోని కార్పొరేట్ కాలేజీల్లో ఈ మధ్యకాలంలో విద్యార్థుల ఆత్మహత్యల నేపథ్యంలో టీపీజేఎంఏ నేతలు సంఘం రాష్ట్ర కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌరి సతీష్, కోర్ కమిటీ మెంబర్ కె బాలకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు తిప్పారెడ్డి, పార్థసారధి, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు కాలేజీలు, కార్పొరేట్ కాలేజీలు, బడ్జెట్ కాలేజీలు వేరు వేరుగా ఉన్నాయని గౌరి సతీష్ తెలిపారు. బడ్జెట్ కాలేజీల్లో మానవీయ కోణంలో పిల్లలకు విద్యాబుద్ధులను నేర్పిస్తున్నామన్నారు. కార్పొరేట్ కాలేజీలు పూర్తిగా వ్యాపార దృక్పథంతో ఎలాంటి విలువలు లేకుండా పిల్లలను మర యంత్రాలుగా మార్చే యాంత్రికమైన విధానాలు పాటిస్తూ పిల్లలను ఒత్తిడికి గురి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు చిన్న చిన్న సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలి కానీ తీవ్రమైన నిర్ణయాలు తీసుకొని తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చవద్దని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం యూనిఫాం ఫీజ్ స్ట్రక్చర్‌ను రూపొందించి.. దానిని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ అడ్మిషన్స్ ప్రక్రియలో ఇంటర్ బోర్డు నిబంధనలను అన్ని కాలేజీలు తూచా తప్పకుండా పాటించేలా ఇంటర్ బోర్డు కఠిన చర్యలు తీసుకోవాలని గౌరి సతీష్ డిమాండ్ చేశారు.

## ఎస్వీ ఆయుర్వేద విద్యార్థినికి ఉత్తమ శోధపత్రం పురస్కారం

**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లోని రాష్ట్రీయ ఆయుర్వేద సంస్థాన్ మానిత విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 23నుంచి 25వరకు జరిగిన ఆయుర్వేద ఔషదోత్పత్తి శాస్త్రా నికి సంబంధించి అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో తిరుపతి ఎస్వీ ఆయుర్వేద కళాశాల విద్యార్థిని డాక్టర్ టి.సిరిగీతకు ఉత్తమశోధపత్రం పురస్కారంలభించింది ఆయుర్వేద కళాశాలలోని రసశాస్త్ర బైషజ్యకల్పన విభాగానికి చెందిన పిజిరెండో సంవత్సరం విద్యార్థిని డాక్టర్ టి,సిరిగీత ఈ సదస్సులో పాలొన్నారు. "కోవిడ్ 19 మహమ్మారి నివారణకు ఆయుర్వేద ఔషధాలు" అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించారు.ఇందులో ఆయు ర్వేద ఔషధ తయారీ రంగానికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని తెలియజేశారు. ఆయుర్వేద నిష్ణాతుల చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయం
మిషన్ భగీరథ సర్కిల్, ఖమ్మం
(SC బాలుర హాస్టల్ ప్రక్కన, రామాలయం వీధి, NSP క్యాంప్, ఖమ్మం)

సంక్షిప్త టెండరు ప్రకటన నెం.15&16/ 2022-23, తేది: 03.03.2023

మిషన్ భగీరథ సర్కిల్, ఖమ్మం వారి ద్వారా అర్హత గల కాంట్రాక్టర్ల నుండి తెలిపిన పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై బిడ్‌లు ఆహ్వానింప బడుచున్నవి. టెండరు షెడ్యూల్లు 06.03.2023 నుండి 13.03.2023న మ.3.00 గం.ల వరకు https://www.tender.telangana.gov.in పై లభ్యమగును మరియు బిడ్‌లు 13.03.2023న సా.4.00 గం.లకు తెరువబడును.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు
DIPR.No.3739-DP/CL/Advt/1/2022-23, తేది: 04.03.2023

